# "గురుదేవోభవ"

రాళ్ళబండి నరసింహారావు

రామాపురం మా వూరు- చిన్న పల్లెటూరు. పచ్చటి పంట పొలాలు. శోభాయమానమైన మామిడి తోటలు, తళ తళలాడే నీళ్ళ చెఱువు- రక రకాల దేవాలయాలు మా వూరి అందాన్ని యినుమడింప చేశాయి. చిన్నతనం నుంచీ నాకు చదువు మీద శ్రద్ధ తక్కువ. మా నాన్న రెడ్డిగారి పొలం కౌలుకు తీసుకుని పంటలు పండిస్తూ వుండేవాడు. పేదరికం, అజ్ఞానం, మా జీవితాల్లో దోబూచులాడు తూండేవి. అయినా వూరు నిండా ఆప్యాయతే! ఆదరణే! అతిథి మర్యాదలే-రాజకీయాలు యింకా వూరిని కలుషితం చేయలేదు.

పరంధామయ్య మేస్టారు మా వూళ్ళో ఏకైక అధ్యాపకులు. మేస్టారికి మా నాన్న చిన్న చిన్న పనులు చేసి పెడుతూ వుండేవాడు ఆయనంటే పెద్దలకు గౌరవం చిన్న పిల్లలకు భయం.

చదువు లేకుండా, పశువులు మేపుకుంటూ,, పొలాల గట్ల మీద తిరుగుతూ, వూరి చెఱువులో యీదుతూ, చుట్టు పక్కల తోటలు పాడు చేస్తూ, లొల్లాయి పదాలు పాడుకుంటూ, తోటి పిల్లలను కొడుతూ, తిడుతూ, తిట్లు తన్నులు తింటూ, కాలం చాలా హాయిగా గడిపేసే వాణ్ని. ఆ రోజులు ఎంతో హాయిగా, మధురంగా వుండేవి.

నా అల్లరి పడలేక, ఒకే కొడుకు నవడం వల్ల గారాబం వల్ల నన్నేమి అనలేక, మా వూళ్ళో వాళ్ళ మాటలు పడలేక నాన్న యిబ్బంది పడేవాడు. నా చిన్న తనంలో నే అమ్మ పోయింది. మా నాయనమ్మ, ముసల్ది యింట్లో వుండేది ఆమెకు ఓపిక తక్కువ, కోపం ఎక్కువ. నేను చేసే అల్లరి భరించలేక కొట్టబోతే పారిపోయి ఆవిణ్ని వెక్కిరించే వాణ్ని. ఆవిడ నన్ను తిట్టేది పక పకా నవ్వేవాణ్ని ఆవిడకి యింకా కోపం వచ్చేది. ఇంట్లో పాత లాంతర్లు, యితర చిన్న చిన్న వస్తువుల్ని విరగ్గొట్టేవాణ్ని. రోడ్డు మీద పిల్లి మొగ్గల పందేలు వేసు కొనేవాళ్ళం. నేనూ సూరిగాడు, నారిగాడు.

నా బాధ పడలేక మా నాన్న నన్ను ఓ రోజు పరంధామయ్యగారింటికి తీసికెళ్ళాడు నన్ను ఆయనకి అప్పగించి చదువు చెప్పమన్నాడు. ఆయనంటే మా పిల్లలందరికి హడల్ ఇరవై, ముప్పై మంది పిల్లల్ని వీధి అరుగు మీద కూర్చోబెట్టుకుని చదువు చెప్పేవాడాయన- సరిగ్గా చదవకపోతే పిడి గుద్దులు గుద్దేవాడు, గోడ కుర్చీ వేయించేవాడు ఎండలో నిలబెట్టేవాడు, సరదాగా నవ్వుతూ ఏదో అనేవాడాయన. మేము నవ్వే వాళ్ళం, నవ్వినందుకు



# గురుదేవో భవ

బెత్తం తీసుకుని వీపులు పగలగొట్టేవాడు- నవ్వక పోతే "వెధవల్లారా? నేను హాస్యమాడితే నవ్వరా? ఎంత పొగరా మీకు?"అని దంచేవాడు ప్రొద్దున్నే లేపేవారు- చిన్న చిన్న గోచీలు పెట్టుకుని మేము స్నానాలకు బయలుదేరే వాళ్ళం. ఆయనే బావిలోంచి నీళ్ళు తోడి మా మీద పోసేవాడు- చద్దన్నం, ప్రొద్దున్నే తినే వాళ్ళం మధ్యాహ్నం దాకా చదువు- మళ్ళీ భోజనం- గడ్డ పెరుగు, ఆవకాయ, ముద్ద పప్పు, కమ్మని నెయ్యి వేసి అన్నం పెట్టేవారు మేస్టారిగారి భార్య పార్వతమ్మగారు

అట్ల తద్దె వస్తే మా ఆగడాలకు అంతు వుండేది కాదు- నాలుగ్గంటలకే లేచి "అట్ల తద్దోయ్! ఆరట్లోయ్! ముద్ద పప్పోయ్! మూడట్లోయ్!" అని పాటలు పాడుకుంటూ మా పల్లెటూళ్ళో అమ్మాయిలు తిరిగే వాళ్ళు రోడ్ల మీద పల్లేరు కాయలు జల్లేవాళ్ళం అట్ల తద్ది నాడు చెఋవుకెళ్ళే అమ్మాయిల కాళ్ళకు ముళ్ళు గుచ్చుకొని, వాళ్ళు మమ్మల్ని తిట్టేవారు వాళ్ళ అవస్థ చూసి నవ్వేవాళ్ళం వాళ్ళు మేస్టారికి రిపోర్ట్ యిచ్చేవారు. ఆయన మమ్మల్ని "చాకి రేవు" పెట్టేవారు పార్వతమ్మగారు దొడ్డ యిల్లాలు, "వాళ్ళు కుర్ర వెధవలు, కొట్టమాకండి! మీరు మాత్రం తక్కువా! చిన్నతనంలో యింతకన్న ఎక్కువ అల్లరి చేసే వారట- మా అత్తగారు (పోయి ఏ లోకంలో వుందో గాని) నాతో అంటూ వుండేవారు" అనేదావిడ నవ్వుతూ- మేస్టారు గుర్రుగా చూసేవారు ఆవిణ్ణి- లోపలికి పొమ్మని కసురుకొనేవారు

భోగి పండుగకి తోటల్లో పడి యిక్కడ, అక్కడ చిల్లరగా దొంగిలించి పెద్ద పెద్ద కట్టెలు, చితుకులు, బొంగులు తెచ్చేవాళ్ళం భోగిమంట పెద్దది వేసేవాళ్ళం మేస్టారి యింటి ముందు వెలిగించిన ఆ భోగిమంట మా వూళ్ళోకల్లా పెద్దదిగా వుండేది. పిడకలతో చేసిన దండలు (గారెల్లా వుండేవి) తీసుకొచ్చి ఆ మంటల్లో వేసే వాళ్ళం, మేస్టారుగారి అమ్మాయిలు- సావిత్రి, దమయంతి- మేమంతా గోచీలు పెట్టుకుని ఆ మంట చుట్టూ ఎగిరే వాళ్ళం మాకు వళ్ళు కాలుతుందేమోనని పార్వతమ్మగారు మమ్మల్ని లోపలికి పిలిచేవాళ్ళు- ఆవిడ ఎన్నిసార్లు పిలిచినా వెళ్ళేవాళ్ళం కాదు- "మిఠాయి పెడుతుంది అమ్మ రండి" అని పిలిచేది సావిత్రి- లోపలికి వెడితే మమ్మల్ని పట్టుకొని మేస్టారు వుతికేశేవారు- మేస్టారిగారి మీద పీకలదాకా కోపం వుండేది నాకు అప్పుడు

ఓ రోజు మేస్టారికి క్షవరం చేయడానికి మంగలి వీరన్న వచ్చాడు- వాడికి ఓ పావలా యిచ్చి మేస్టారు గుండుకి నెత్తురొచ్చేటట్లు కత్తితో గీయమన్నాం వాడు 'సరే' అని పావలా తీసుకొని జేబులో వేసుకున్నాడు- మేస్టారి చిన్న గావంచా గుడ్డ కట్టుకొని, పీట వేసుకుని కూర్చొన్నారు ఆయన తలకి చన్నీళ్ళు పట్టించి క్షవరం మొదలు పెడుతూ వీరన్న ఆయనకి మా చిన్న కోరిక విన్నవించాడు, మీసాల చాటు నుంచి నవ్వుకుంటూ- మధ్యలో లేచి వచ్చి మమ్మల్ని పట్టుకొని వీపులు బద్దలు కొట్టా డాయన

రెండు, మూడుసార్లు పదో తరగతి తప్పి, ఎలాగో పరీక్ష పాస్ అయ్యాను మేస్టారు నన్ను తీసుకుని టౌనుకి తీసికెళ్ళి కాలేజీలో చేర్చారు- మేస్టారంటే నాకు చాలా కోపం ఆయన తంతూంటే వళ్ళు మండిపోయేది మా నాయన, నాయనమ్మ కూడా నన్ను ఎప్పుడూ తన్నలేదు. ఈయనేమో యిష్టం వచ్చినట్లు 'మద్దెల' వాయించేస్తున్నాడు- అనిపించేది "ఆయన చచ్చిపోతే పీడ విరగడౌతుంది' అని అనిపించేది ఆయన పోతే వేణుగోపాలస్వామి వారికి కొబ్బరికాయ కొడతామని మ్రొక్కుకునేవాళ్ళం చిన్నతనంలో ఆయన కొట్టిన దెబ్బలు, తిట్టిన తిట్లు గుండెల్లో నిలిచిపోయాయి- ఆయన మీద కోపం, పగ- నిలువెత్తున విజృంభించేవి- "నా మేలు కోసమే ఆయన తిడుతున్నాడు, కొడుతున్నాడు" అనే జ్ఞానం వుండేది కాదు "నిందు మనంబు నవ్య నవనీత సమానము పల్కు దారుణా ఖండల శస్త్రతుల్యము విప్రులందు" అనే సంగతి తెలిసేది కాదు

'గణపతి'లా, "చదువు, సంధ్యా రాకపోయినా ఫరవాలేదు- భయం, భక్తి వస్తాయి నా దగ్గర" అనే- వాడాయన- వూళ్ళోని పెద్ద వాళ్ళతో- "అవును- అయ్యగోరూ!" అనే వాగిరెద్దుల్లా తలలాడించే వారు భక్తి ప్రవత్తులతో నాకు విపరీతమైన కోపం వచ్చేది వాళ్ళ మీద, ఆయన మీద.

కాల చక్రం ఎవరి కోసం ఆగదు- నేను బి ఎ. పూర్తి చేసుకున్నా ఎకౌంటింట్ జనరల్ ఆఫీసు, హైదరాబాద్‌లో వుద్యోగం దొరికింది మా నాన్న పోయాడు- ఎప్పుడో ఒకసారి మా వూరు వెళ్ళేవాణ్ణి వూరంతా మారిపోయింది "ఆధునిక నాగరికత పల్లెటూళ్ళ అందాల్ని కూడా దోచేస్తున్నది" అనిపించింది, వూరు చూస్తే పెద్ద పెద్ద మేడలు, కాఫీ హొటళ్ళు, సినిమా హాల్స్ పల్లెటూళ్ళను కూడా ఆక్రమించు కొంటున్నాయి వూరి చెఋవులో నీళ్ళు లేవు- మామిడి తోట లేదు అందులో ఎవరో యిళ్ళ స్థలాలు కేటాయించారు అక్కడో హవుసింగ్ కోలనీ వస్తుందిట మేస్టారింటికి వెళ్ళాను, వెళ్ళాలని లేకపోయినా పాడైపోయిన పెంకుటిల్లు మేము కూర్చుని చదువుకొనే వరండా బోసిపోయి, బీటలు వారి వుంది కాసేపు ఆగి "మేస్టారూ!" అని పిలిచాను లోపలి నుంచి ఎవరివో గొంతుకలు నెమ్మదిగా వినిపిస్తున్నాయి మేస్టారు బయటికి వచ్చారు. బాగా మారిపోయారు అకాల వృద్ధాప్యం కనిపిస్తుంది ముఖంలో. అయినా నన్ను గుర్తుపట్టి, కౌగలించుకొని లోపలికి తీసికెళ్ళారు. పార్వతమ్మగారు మంచాన పడ్డారు- ఆవిడకు పక్షవాతం- ఆడపిల్లలు కనిపించలేదు- వాళ్ళను గురించి ఆయన్ని అడిగాను ఆయన వదనం వాడిపోయింది "లేరు" అన్నారు ముక్తసరిగా నాకు అర్థం కాలేదు- మళ్ళీ అడిగితే బావుండదని వూరుకున్నాను నిశ్శబ్దం, వుక్కపోత భరించ లేనట్లున్నాయి బూజు పట్టి బీటలు వారిన గోడలు, విరిగిన మంచాలు, వస్తువులు. యిల్లు కళా హీనంగా వున్నది. వస్తానని చెప్పి తిరిగి వచ్చేశాను. "మమ్మల్ని చిన్నతనంలో హింసించినందుకు భగవంతుడు మీకు మంచి శిక్ష వేశాడు మేస్టారూ!" అనుకొన్నాను వూళ్ళో కనుక్కొంటే తెలిసింది 'తండ్రి పెళ్ళి చేయలేదని తెలిసి సావిత్రి పక్క యింటి దర్జీ కుర్రాడితో లేచిపోయిందిట- మరో ఆరు నెలలకి దమయంతికి మశూచి జ్వరం వచ్చి చచ్చిపోయిందిట ఆయనకి మగ పిల్లలు లేరు. "మా బాగా అయింది" అనుకున్నాను ఏ మాత్రం జాలి, కరుణ, ఆప్యాయత నాకు కలగలేదు ఆయనఎడల రాక్షసత్వం, క్రౌర్యం, ప్రతీకారం ఏదో విధంగా తీరిన మానసిక తృప్తి మనస్సులో చోటు చేసుకొన్నాయి. ఆ వూళ్ళో వుండాలనిపించలేదు- ఎవరున్నారు నాకు మాత్రం ఈ వూళ్ళో నాన్న, నాయనమ్మా పోయారు. వున్న చిన్న యిల్లు అక్కడి వాళ్ళకే అమ్మేసి డబ్బు తీసుకొని హైదరాబాద్ బయలుదేరాను.



వచ్చేటప్పుడు మేస్టారిగార్ని చూడాలనిపించలేదు-

మరో అయిదేళ్ళు గడిచిపోయాయి చక చకా నాకు పెళ్ళయింది సుగుణతో- ప్రేమ వివాహం కాకపోయినా మాది అన్యోన్య దాంపత్యం మరో ఏడాదికి 'నాని'గాడు పుట్టాడు. పొదుపుగా సంసారం చేసుకుంటుంది సుగుణ- పరిమిత కుటుంబం. ఇంటికి కావలసిన వస్తువులన్నీ కొన్నాను మెహదీపట్నంలో 'సైట్' తీసుకున్నాను. చిన్న ఇల్లు కట్టాలనే కోరిక- బేంక్‌లో సుమారుగా పాతిక వేలు వేశాను-

మధ్య మధ్య మేస్టారు నా ఆఫీసుకొచ్చేవారు పూర్వం కోపం లేకపోయినా ఆయన్ని ప్రేమగా పలకరించలేకపోయే వాణ్ణి- పెద్ద వాణ్ణయినా చిన్నప్పటి భయం పోలేదు అప్పుడప్పుడు నవ్వు కూడా వచ్చేది నాకు ఆయనంటే ఎందుకు భయపడాలని- కాని కారణం తెలిసేది కాదు ఆయనకి ఆర్థిక సహాయం చేయాలని మనస్సులో వుండేది కాదు- అయినా పైకి "ఏమైనా డబ్బు కావాలా! మేస్టారూ!" అని అడిగేవాణ్ణి ఆయన చిరునవ్వు నవ్వి, నా భుజం తట్టి "కావాలంటే నిన్ను కాక మరెవర్ని అడుగుతానురా, ప్రస్తుతం అవసరం లేదు" అనేవారు

తర్వాత ఏడాదికి మేస్టారు దగ్గర నుంచి టెలిగ్రాం వచ్చింది అర్జంటుగా ఎంతో కొంత డబ్బు పంపమని చాలా అవసరంలో వున్నానని పంపాలా? వద్దా? అని ఆలోచించి పంపకుండానే వూరుకొన్నాను ఆయనకి సమాధానం కూడా రాయలేదు- సుగుణతో కూడా చెప్పలేదు

ఓ రోజు సాయంత్రం ఆఫీసు నుంచి వస్తున్నాను స్కూటరు మీద. ఏ జి ఆఫీసుటర్నింగ్ దగ్గర ఓ లారీ నన్ను గుద్దేసింది -తర్వాత ఏం జరిగిందో నాకు తెలియలేదు

నాకు మూడ్రోజుల తర్వాత ఉస్మానియా ఆస్పత్రి 'ఇంటెన్సివ్ కేర్ యూనిట్'లో మెలుకువ వచ్చిందిట- ఒళ్ళంతా చెప్పలేని బాధ- నీరసంగా కళ్ళు తెరవబోయాను కళ్ళు తెరుచుకోలేదు భయంతో తడుముకున్నాను కళ్ళకు బ్యాండేజ్ హాస్పిటల్‌లో సిస్టర్స్ ఎవరో నెమ్మదిగా మాట్లాడుకుంటున్న మాటలు చెవినబడ్డాయి

"ఇతను ఎవరో చాలా అదృష్టవంతుడు అంత సీరియస్ ఏక్సిడెంట్‌లో ప్రాణం పోలేదు కళ్ళు మాత్రం దెబ్బ తిన్నాయి" నా గుండె లయ తప్పింది "ఏవిటీ! నాకు కళ్ళు పోయాయా? ఈ ప్రపంచం నాకింక కనిపించదా? హే భగవాన్! ఏవిటీ శిక్ష నాకు" మనస్సులో ఆవేదన- క్షోభ- ఈ జీవితం యింక ఎలా గడుస్తుంది? ఉద్యోగం పోతుందా? సంసారం ఎలా చేసుకోవాలి? జీవితం ఎలా గడపాలి?" అన్నీ ప్రశ్నలే మనసు మూగవోయింది సుగుణ నా దగ్గరే కూర్చుని, ఓదార్పుగా నా చేతులు పట్టుకుంది ఆమె ముఖం దుఃఖ భారంలో ఎలా వుందో వూహించుకుంటేనే నన్ను నేను కంట్రోల్ చేసుకోలేకపోయాను

సుగుణ నాకు ధైర్యం చెప్పింది "ఫరవాలేదండీ! భగవంతుడు దయామయుడు మీ ప్రాణాలు కాపాడాడు అదే నాకు పదివేలండీ రెండు, మూడు నెలల్లో మీకు కళ్ళకు ఆపరేషన్ చేస్తారుట బాధ పడకండీ... మీరు బాధ పడితే నేను తట్టుకోలేను" అంది దగ్గుత్తికతో-

రోజులు భారంగా గడుస్తున్నాయి ఆపరేషన్ రోజు దగ్గర పడింది. ఆపరేషన్ తర్వాత కళ్ళు వస్తాయో లేదో తెలియని పరిస్థితి

ఆపరేషన్ రూమ్‌లోకి తీసుకెళ్ళారు నన్ను. డాక్టర్లు ధైర్యం చెప్పారు కాని ఏం జరుగుతుందో అని ఆందోళన. ఆపరేషన్ అయిపోయింది రెండు రోజుల్లో కుట్లు తీసేస్తామన్నారు డాక్టర్లు నిముషం ఒక్క యుగంతో గడుస్తోంది. అన్న సమయానికి కట్లు తీశారు .


నెమ్మదిగా

జాగ్రత్తగా

కళ్ళు జాగ్రత్తగా తెరవమన్నారు డాక్టర్లు-

ప్రయత్నం- భయం- ఆందోళన-

నాకు తెలిసింది నేను చాలా పెద్దవాణ్ణయ్యాను మీ అమ్మ (నా భార్య) మరణించింది పక్షవాతంతో అప్పుడే నీకు డబ్బు పంపమని వ్రాశాను ఏదో కష్టాల వల్ల ఆర్థిక యిబ్బందుల వల్ల పంపి వుండవు- అయినా అది బ్రతికే యోగం లేదు బ్రతికినా అది మరణ సదృశమే! నేనూ వృద్ధుణ్ణయ్యాను ఇంక ఎంతో కాలం బ్రతకనని తెలుసు నా కళ్ళు మాత్రం బాగా వున్నాయి అవి నీకు తోడ్పడాలని నా అభిలాష. చివరి కోరిక అందుకే అది నీకు చేరేటట్టు ముందుగా ఏర్పాట్లు చేశాను జీవితంలో చరమాంకాన వున్న నా కన్నా, అవి నీకు ఎక్కువ ఉపయోగం అవి నీకు త్వరగా అందాలని, నేను మీ అమ్మను తొందరగా చేరుకోవాలనే ఆకాంక్షతో ఈ నాపనికిరాని జీవితానికి ఫుల్‌స్టాప్ పెట్టేస్తున్నాను నువ్వు బాధపడక సుగుణ, నువ్వు హాయిగా కలకాలం పిల్లా పాపలతో సుఖంగా వర్ధిల్లాలి చిన్నతనంలో అధ్యాపకుడిగా, నీ మేలు కోరి నిన్ను



శిక్షించాను కోపంతో కాదు, ఆప్యాయతతో నీ అభివృద్ధి కోరి అయినా నీ మనస్సులో నా మీద కోపం వుందని తెలుసుకోలేననుకున్నావా? వీలయితే నన్ను క్షమించు ఎప్పుడైనా ఈ బీద మేస్టార్ని తలుచుకో- అదే నా ఆత్మకు శాంతి కలిగిస్తుంది మీ అందరికీ నా ఆశీస్సులు "

నీ

పరంధామయ్య

కళ్ళు తెరిచాను ముందు మసక మసకగా, తర్వాత నెమ్మదిగా సరిగ్గా కళ్ళు కనిపిస్తున్నాయి డాక్టర్లు, సుగుణా, హాస్పిటల్ సిబ్బంది పరిసరాలు అన్నీ కనిపిస్తున్నాయి "ఓ గాడ్! థేంక్ యు వెరీమచ్ యు గేవి మి ఏ న్యూ లీజ్ ఆఫ్ లైఫ్"- సంతోషం పట్టలేనంత

సుగుణ కూడా చాలా హేపీగా వుంది

డాక్టర్‌గారు వచ్చి నా చేతిలో ఒక కవర్ పెట్టారు ఇది మీ పేర వచ్చింది "ఎవరో పుణ్యాత్ములు మీకు కళ్ళు డొనేట్ చేశారు లేకపోతే మీకు కళ్ళు వచ్చి వుండేవి కావు ఎనీ హవ్ యూ ఆర్ లక్కీ" అన్నాడాయన.

ఉత్తరం తెరిచాను వణికే చేతులతో

ప్రియమైన అబ్బాయికి,

"బాబూ! ఈ వుత్తరం నువ్వు అందుకునే సరికి నేను ఎక్కడ వుంటానో తెలీదు కాని సుదూరంలో, మాత్రం వుంటాను నీకు ఏక్సిడెంట్ అయిన సంగతి

ఉత్తరం చదువుతున్నా, కళ్ళలోంచి ధారాపాతంగా కన్నీళ్ళు- అక్షరాలు అలుక్కుపోతున్నాయి. గుండె భావోద్రేకంతో ఎగసెగసి పడుతూంది ఆ పవిత్రమైన కళ్ళను, నా పాపిష్టి చేతులతో ముట్టుకుని పెదవుల పైన గుండెల పైన ఆనించుకున్నాను పదే పదే

"నా కనులు నీవిగా చేసికొని చదు" అని ఘంటసాల పాట శ్రావ్యంగా రేడియోలో వినిపిస్తున్నది

"గురుదేవో భవ!" అని హృదయం నినదిస్తున్నది. □